విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 219 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



పొన్నం అశోక్ గౌడ్ గారు, ఛైర్మన్, లీగల్ సెల్ - TPCC , తమ బృందంతో కలిసి 1 ఫిబ్రవరి 2025న భద్రాచలం మీరా టీ. వెంకట్ రావు గారిని భద్రాచలంలో కలిశారు. ఈ సందర్భంగా, కె. సంజయ్ కుమార్ గారు, ఇ. దేవా గారు, మోమిన్ రోషన్ జమీర్ సాహెబ్, నరేందర్ గారు, సురేందర్ గారు, రాజ్ కుమార్ గారు, నాగేశ్ గారు, సత్యనారాయణ గారు, లీగల్ సెల్ - TPCC బృంద సభ్యులు మరియు న్యాయవాదులు హాజరయ్యారు.




ఎల్. సత్యనారాయణ గారు, అధ్యక్షుడు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్, కొత్తగూడెం, 1 ఫిబ్రవరి 2025న కొత్తగూడెం అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్‌లో పొన్నం అశోక్ గౌడ్ గారిని (అధ్యక్షుడు, లీగల్ సెల్ - TPCC ) మరియు మోమిన్ రోషన్ జమీర్ సాహెబ్ గారిని (అడ్వొకేట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇన్‌చార్జ్, లీగల్ సెల్ - TPCC) సన్మానించారు.



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ పార్టీ
కార్యాలయంలో ఘన స్వాగతం మరియు సన్మానం
తేదీ: 02-02-2025


ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ పార్టీ కార్యాలయం లో పొన్నం అశోక్ గౌడ్ గారు, లీగల్ సెల్ - ప్రాజజ ఛైర్మన్ కు ఘన స్వాగతం తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా మోమిన్ రోషన్ జమీర్ సహెబ్, అడ్వొకేట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఇన్‌చార్జ్ సోషల్ మీడియా, లీగల్ సెల్ (న్యాయం, మానవ హక్కులు మరియు ఆర్టీఐ విభాగం), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, సింగం జనార్దన్ గారు, కార్తీక్ గారు, ఇతర అడ్వొకేట్లు మరియు లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.




పొన్నం అశోక్ గౌడ్ గారు, ఛైర్మన్, లీగల్ సెల్ - TPCC , 1 ఫిబ్రవరి 2025న కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లో లీగల్ సెల్ - TPCC సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో కె. సంజయ్ కుమార్ గారు, ఇ. దేవా గారు, మోమిన్ రోషన్ జమీర్ సాహెబ్, ఎల్. సత్యనారాయణ గారు (అధ్యక్షుడు, బార్ అసోసియేషన్, కొత్తగూడెం), వి. వెంకటేశ్వర రావు గారు, నరేందర్ గారు, సురేందర్ గారు, రాజ్ కుమార్ గారు, నాగేశ్ గారు, సత్యనారాయణ గారు, లీగల్ సెల్ - TPCC బృంద సభ్యులు మరియు న్యాయవాదులు హాజరయ్యారు.




ఎం. రామ్ దాస్ నాయక్ గారు, ఎమ్మెల్యే, వైరా అసెంబ్లీ నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, 1 ఫిబ్రవరి 2025న ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో పొన్నం అశోక్ గౌడ్ గారిని (అధ్యక్షుడు, లీగల్ సెల్ - TPCC ) సన్మానించారు. ఈ సందర్భంగా, సంజయ్ కుమార్ గారు, మోమిన్ రోషన్ జమీర్ సాహెబ్, సత్యనారాయణ గారు, సత్యనారాయణ మూర్తి గారు, లీగల్ సెల్ బృంద సభ్యులు మరియు న్యాయవాదులు హాజరయ్యారు.




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 219 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-



## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

ప్రయాగ్‌రాజ్,
అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి.

-మిగతా 3 లో

# ఢిల్లీలో బీజేపీకే మొగ్గు

కాషాయ పార్టీకి పట్టంగట్టిన ఎగ్జిట్ పోల్స్




- మెజార్టీ సర్వే నివేదిక లు బిజెపి వైపు
- హోరాహోరి తప్పదు అంటున్న మరికొన్ని సంస్థలు
- కాంగ్రెస్ ఖాత తెరవడం కష్టమేనని స్పష్టికరణ
- ఢిల్లీలో ముగిసిన పోలింగ్.. మొదలైన ఉత్కంఠ
- గెలుపు ధీమాలో బిజెపి నేతలు...

న్యూఢిల్లీ
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నిర్వహించగా, వీటి ఫలితాలు ఈ నెల 8న ప్రకటించనున్నారు.

-మిగతా 3 లో



## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

- అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్
అండర్-19 మహిళా టీ20 క్రికెట్ వరల్డ్ కప్‌లో రాణించిన భద్రాచలానికి చెందిన క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను త్రిష మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సీఎం ఆమెన శాలువాతో సత్కరించి రూ..కోటి నజరానాను ప్రకటించారు. భవిష్యత్‌లో భారత్ తరపున మరిన్ని టోర్నీల్లో

-మిగతా 3 లో



## బీసీ కులగణన సర్వే తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కేటీఆర్..

హైదరాబాద్,
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే

-మిగతా 3 లో

## బీసీల జనాభాను తగ్గించామా?


### అందుకు ఆధారమేంది?



- బీఆర్ఎస్, బీజేపీలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రశ్న
- తప్పుడు ప్రచారం చేసి ప్రజలను గందరగోళ పరచొద్దు
- బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందని వ్యాఖ్య

-హైదరాబాద్
బీసీల జనాభాను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిందా? మీ లెక్కేంది? అందుకు సంబంధించిన మీ వద్ద ఉన్న ఆధారమేంది? అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రశ్నించారు. బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందని చెప్పారు. అందువల్ల తప్పుడు ప్రచారం చేసి ప్రజలను గందగోళన పరచొద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్,

-మిగతా 3 లో



## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

-8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఇసి
-మూడు ఆప్ నియోజకవర్గాలపైనే అందరి దృష్టి

న్యూఢిల్లీ,
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 8న ఓట్ల లెక్కింపు జరుగనుంది. బిజెపి, ఆప్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించి పోరాడాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఏపార్టీకి మెజార్టీ వస్తుందనే సంగతి పక్కనపెడితే.. అందరి దృష్టి మూడేమూడు నియోజకవర్గాలపై ఉంది.

-మిగతా 2 లో

## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు



- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి

హైదరాబాద్,
కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే

-మిగతా 3 లో


## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

### 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

హైదరాబాద్,
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్

-మిగతా 3 లో





## టెట్‌లో తగ్గిన ఉత్తీర్ణత

- పేపర్-1లో 59.48 శాతం, పేపర్-2లో 31.21 శాతం అర్హత
- గతసారి కంటే పేపర్-1లో 7.65 శాతం, పేపర్-2లో 2.97 శాతం మంది తగ్గుదల
- ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

హైదరాబాద్
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో

-మిగతా 3 లో

# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

## ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత




**హైదరాబాద్,**
కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

# 17.03 లక్షల మందికి లబ్ది



**-హైదరాబాద్**
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బుధవారం నుంచి ఎకరా వరకు సాగులో ఉన్న భూములకు రైతుభరోసా జమ చేయడం ప్రారంభమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడించారు. 17.03 లక్షల మంది రైతుల అకౌంట్లలో డబ్బులు జమ కానున్నట్టు తెలిపారు. ఈ నిధులను నిర్ణీత కాల వ్యవధిలో చెల్లించుటకు రేవంత్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు భరోసా ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.1126.54 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఇప్పటికే రైతుబంధుకు రూ. 7625 కోట్లు, రుణమాఫీకి రూ.20,616.89 కోట్లు, రైతు బీమాకు రూ.3000 కోట్లు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. రూ. 14,893 కోట్లతో 20,11,954 మెట్రిక్ టన్నుల పత్తిని మద్దతు ధరకు సేకరించినట్టు వివరించారు. పత్తి పంటను పూర్తిగా సేకరించేందుకు గడువు కోరామని తెలిపారు. రూ.406.24 కోట్లతో సోయాబీన్, పెసర్లు, కందులను మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల వద్ద నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేశామని వివరించారు.

# దేశ రాజ్యాంగం నిరంతరం దాడికి గురవుతోంది




**-హైదరాబాద్ :**
బీఆర్ అంబేద్కర్ వంటి దళిత నేతల పట్ల గౌరవం ఉన్నట్టు నటిస్తూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ రాజ్యాంగం నిరంతరం దాడికి గురవుతోందని తెలిపారు. దళిత స్వాతంత్ర్య సమర యోధుడు జగలాల్ జయంతి సందర్భంగా బిహార్ రాజధాని పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ప్రసంగించారు. భారతదేశంలోని ప్రతి సంస్థలో దళితులు, గిరిజనులు, ఓబీసీలు నాయకత్వ స్థానాన్ని చేపట్టే రోజు కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. వారికి కేవలం రాజకీయ ప్రాతినిధ్యం సరిపోదని నొక్కి చెప్పారు. దళితులు, అణగారిన వర్గాల హక్కులకు రాజ్యాంగం హామీ ఇస్తున్నందున దానికి వ్యతిరేకంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉన్నాయని ఆరోపించారు. మీడియాలో దళితుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, అందుకే వారి సమస్యలు బయటకు రావడం లేదని నొక్కి చెప్పారు. మోడీ అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం ఇస్తున్నారని, ఎన్నికల్లో వారికి లభించే టిక్కెట్ల సంఖ్యను ఉదహరిస్తున్నారని కానీ దళిత ఎమ్మెల్యేలు, ఎంపీల నుంచి అన్ని అధికారాలను లాక్కున్నాడని విమర్శించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలోబిహార్‌లో కుల గణన సర్వే అనుకున్న స్థాయిలో జరగలేదని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కుల గణనను పకడ్బందీగా నిర్వహించిందని తెలిపారు.

# అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

**-అక్రమంగా ఉంటున్నారన్న కారణంగా 205మంది రాక**
**-ట్రంప్ ఆదేశాలతో సైనిక విమానంలో తరలింపు**




**న్యూఢిల్లీ,**
చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 205 మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17.. బుధవారం మధ్యాహ్నం పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం.. కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. వీరంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారిగా తెలుస్తోంది. అయితే, వీరిని అదుపులోకి తీసుకునేందుకు స్వదేశంలో ఎలాంటి ఆదేశాలు లేవని సమాచారం. అవసరమైన తనిఖీల అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి బయటకు పంపించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు దిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని వివరించారు. అమెరికా హోంలాండ్ అధికారుల లెక్కల ప్రకారం.. 20,407 మంది భారతీయుల వద్ద సరైన పత్రాలు లేనట్లు గుర్తించిన అధికారులు.. 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ నిర్బంధంలో ఉన్నారు. తొలివిడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు. అక్రమవలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉన్న 5,000 మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే కొంతమందిని సైనిక విమానాల్లో గటేమాలా, పెరు, హోండూరస్ తదితర దేశాలకు తరలించింది.

అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాల పట్ల ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది

# సంగారెడ్డిని డంపింగ్‌యార్డు చేసే కుట్ర

**-జిహెచ్ఎంసి తీరుతో కలుషితం కానున్న గ్రామాలు**
**-తోణమే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఉద్యమం**
**-మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక**



**హైదరాబాద్,**
సంగారెడ్డిని మరో జవహర్‌నగర్ డంపింగ్ యార్డుగా మార్చాలని కుట్ర జరుగుతోందని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. సంగారెడ్డి రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ కలిసి అక్కడి భూములను కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిశ్రమల వ్యర్థాలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. జిన్నారం, పారా నగర్ గ్రామాలను డంపింగ్ యార్డులుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వమే చెత్తశుద్ధి కోసం 150 ఎకరాలు కేటాయించిందని అధికారులు చెబుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పద్ధతుల్లో వ్యవహరిస్తోందన్నారు. రాత్రికి రాత్రే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. పట్టణాల చెత్తను గ్రామాలకు తరలిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శుద్ధి పేరుతో నల్లవల్లి ఫారెస్ట్ లో రోజుకి వంద లారీల చెత్త పోసేందుకు జిహెచ్ఎంసి ప్లాన్ చేస్తుందని విమర్శించారు. నలవల్లిలో చెత్త శుద్ధి పనులు ఆపకుంటే అధికారులకు భౌతిక దాడులు తప్పవని జీహెచ్ఎంసీకి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్, రంగారెడ్డి అయిపోయింది ఇప్పుడు పఠాన్ చెరువు మీద పడ్డారా?. అని ప్రశ్నించారు. పట్నం చెత్తను ప్లలెలో వేస్తానంటే ఊరుకోబోమని హెచ్చరించారు. దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటున్నారని ఫైర్ అయ్యారు. పటాన్ చెరువు ప్రాంతం ఇప్పటికే కంపెనీలతో కలుషితం అయ్యిందన్నారు. 2015 లో అప్పటి ప్రభుత్వం దీనికి పర్మిషన్ ఇచ్చిందని రెవిన్యూ అధికారులు చెప్తున్నారు. . అరెస్ట్ చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలి.. పచ్చని అడవుల్లో చెత్త వేసి భూములు కలుషితం చేస్తామంటే ఊరుకునేది లేదు. దీన్ని ఉపసంహరించుకోకుంటే నిరసనకు దిగుతాం. పోలీసులతో ప్రజలను బయటపెట్టి పనులు చేపట్టడం సరికాదు . పోలీస్ పహారాలో వేస్తున్న రోడ్లను.. చేస్తున్న పనులను వెంటనే ఆపాలి. లేదంటే ఇక్కడి నుంచి నేరుగా అక్కడికి బయల్దేరుతామని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గాజాను స్వాధీనం చేసుకుంటాం

**- ఆర్థికంగా అభివృద్ధి చేస్తామంటూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**
**-వేరే దేశాలకు వెళ్లి స్థిరపడాలంటూ సూచనలు**
**- సరైన ఆలోచనే అన్న నెతన్యాహు**
**- ఉలిక్కిపడిన మధ్య ప్రాచ్యం**
**- ఖండించిన హమాస్**
**- మా భూమి నుంచి మమ్మల్నెలా పంపిస్తారని ప్రశ్న**



**వాషింగ్టన్, గాజా:**
ఇజ్రాయిల్ దాడులతో చిన్నాభిన్నమైన గాజా ప్రాంతాన్ని అమెరికా స్వాధీనం చేసుకుంటుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని, అక్కడ అపరిమితమైన సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తామని, కొత్తగా ఇళ్ళను నిర్మిస్తామని వెల్లడించారు. కాగా ట్రంప్ ప్రకటన చరిత్రను మారుస్తుందని నెతన్యాహు అభిప్రాయపడ్డారు.
వైట్‌హౌస్‌లో మంగళవారం ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుతో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్, గాజాల మధ్య నెలకొన్న తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. గాజా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని మాత్రమే ట్రంప్ చెప్పారు. అక్కడ నివసించడానికి ఎవరిని అనుమతిస్తారనే విషయాలు వెల్లడించలేదు. ప్రస్తుతం గాజాలో నివసిస్తున్న పాలస్తీనియన్లందరూ అక్కడ నుండి వెళ్ళిపోవాలని, మధ్య ప్రాచ్యంలోని ఇతర దేశాల్లో నివసించాలని అన్నారు. గాజాను తమ అధీనంలోకి తీసుకుని, దాడుల కారణంగా ధ్వంసమైన భవనాలన్నింటినీ కూల్చివేసి, పేలని బాంబులను నిర్వీర్యం చేసి, ఇతర ఆయుధాలను అక్కడ నుంచి తొలగించి, ఆ ప్రాంతాన్నంతా శుభ్రపరుస్తామని చెప్పారు. ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టిస్తామన్నారు. అక్కడ నివసించేవారికి ఇండ్లు కూడా నిర్మిస్తామన్నారు. వారికి వేరే ప్రత్యామ్నాయం లేకనే పాలస్తీనియన్లు గాజాకు తిరిగి వెళ్లానుకుంటున్నారని అన్నారు. ప్రమాదకరంగా వున్న భవనాల్లో నివసిస్తూ, అనుక్షణమూ భయం, భయంగా బతుకు వెళ్లదీసే బదులు భద్రత వున్న ఇళ్ళల్లో, మంచి వాతావరణంలో వారు జీవించవచ్చని సూచించారు. గాజాకు అమెరికా బలగాలను పంపే అవకాశం వుందా అని ప్రశ్నించగా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గాజాను స్వాధీనం చేసుకోవడానికి ప్రణాళికలు రచిస్తున్నామని, భవిష్యత్‌లో మధ్యప్రాచ్యంలో పర్యటన సందర్భంగా గాజా, ఇజ్రాయిల్, సౌదీ అరేబియాలను సందర్శిస్తానని ట్రంప్ చెప్పారు. గాజా స్ట్రిప్‌ను మృత్యువు, విధ్వంసాలకు చిహ్నంగా ట్రంప్ అభివర్ణించారు. నరకానికి ప్రవేశద్వారంలా వుందన్నారు. అక్కడ నివసించడం ఏ మాత్రమూ సరికాదన్నారు.

# బిసి కులగణన సర్వే తప్పల తడక

(మొదటి తరువాయి)

పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోన్రూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# బీసీల జనాభాను తగ్గించామా?

(మొదటి తరువాయి)

బీర్ల ఐలయ్య, ఈర్లపల్లి శంకర్, పార్టీ నాయకులు చరణ్‌కౌశిక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో బీసీ కులగణన, ఎస్సీ వర్గకరణకు మోక్షం లభించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీసీ కులగణన జరిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అనీ, బీహార్ లాంటి రాష్ట్రం కులగణన చేపట్టినా%ూ% అది కార్యరూపం దాల్చలేదన్నారు. కుల గణన సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలకు బదులు సలహాలు, సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులగణనపై ప్రతిపక్ష, స్వపక్ష నేతల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు. బీసీల జనాభాను తగ్గించి చూపే ప్రయత్నం చేశారనడం సరైందికాదన్నారు. అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకుని పక్కాగా సర్వే చేసినట్టు చెప్పారు. 'ఏ లెక్కల ఆధారంగా కులగణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి. రాజకీయ నాయకుల ఉచ్చులో బీసీ సంఘాలు, నాయకులు పడవద్దు' అని విజ్ఞప్తి చేశారు. బీసీలను అణగదొక్కిన పార్టీలు, నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. బీసీ లెక్కలు తగ్గాయంటూ మాట్లాడుతున్న వారికి ప్రామాణికమేంటని ప్రశ్నించారు. తప్పుడు మాటలతో బీసీలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. గత పదేండ్లలో బీసీలకు ఏం న్యాయం చేశారో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీల జనాభా తగ్గించింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆకాంక్ష నెరవేర్చ డంతో ప్రతిపక్షాలు కడుపుమంటతో అడ్డగోలుగా మాట్లాడుతున్నాయని విమర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే మంచిదే అయితే దాన్ని ఎందుకు టేబుల్ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణనపై ఎవరికైనా అనుమానాలు ఉంటే అన్ని విషయాలూ మాట్లాడుకుంటామని సూచించారు. కాంగ్రెస్ నేతలు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా పార్టీ క్రమశిక్షణకు లోబడే ఉండాలని సూచించారు. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా కులగణనకు ఇంకా వివరాలు ఇవ్వకపోతే ఇప్పటికైనా ఇవ్వాలని కోరారు.

## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

(మొదటి తరువాయి)

సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మె?దట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయె?ద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.

## టెట్‌లో తగ్గిన ఉత్తీర్ణత

(మొదటి తరువాయి)

విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విడుదల చేశారు. టెట్ ఫలితాల్లో గతసారి కంటే ఈసారి ఉత్తీర్ణత తగ్గింది. గతేడాది నవంబర్ నాలుగున టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. గతనెల రెండు నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. టెట్‌కు 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. పేపర్-1ను ఎనిమిది విడతల్లో ఏడు భాషల్లో (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, బెంగాలీ) నిర్వహించామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేపర్-2ను 12 విడతల్లో ఏడు భాషల్లో (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, సంస్కృతం) నిర్వహించామని పేర్కొన్నారు. టెట్ పేపర్-1కు 94,327 మంది దరఖాస్తు చేయగా, 69,496 మంది పరీక్ష రాశారని వివరించారు. వారిలో 41,327 (59.48 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

## ఢిల్లీలో బీజేపీకే మొగ్గు

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో పోలింగ్ సమయం ముగిసిన తరువాత అంటే బుధవారం సాయంత్రం పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశాయి. ఇందులో ఎక్కువ ఎగ్జిట్ పోల్స్ స్వల్ప తేడాతో బీజేపీ విజయం సాధిస్తుందని వెల్లడించాయి. పీపుల్స్ పల్స్ బీజేపీకి 51 నుంచి 60 సీట్లు, ఆప్‌కు 10 నుంచి 19 సీట్లు వస్తాయని తెలిపింది. పీపుల్స్ ఇన్‌సైట్ బీజేపీ కి 40 నుంచి 44, ఆప్‌కి 25 నుంచి 29 సీట్లు వస్తాయని తెలిపింది. పి-మార్క్ బీజేపీకి 39 నుంచి 49, ఆప్‌కు 21 నుంచి 31 సీట్లు వస్తాయని అంచనా వేసింది. జెవిసి ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39 నుంచి 45, ఆప్‌కు 22 నుంచి 31 సీట్లు వస్తాయని తెలిపింది. చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39 నుంచి 44, ఆప్‌కు 25 నుంచి 28 సీట్లు వస్తాయని తెలిపింది. అయితే రెండు సంస్థలు ఈ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తాయని అంచనా వేశాయి. వీ ప్రెసిడే ఆప్‌కు 46 నుంచి 52 సీట్లు, బీజేపీకి 18 నుంచి 23 సీట్లు వస్తాయని తెలిపింది. మైండ్ బ్రింక్ ఆప్‌కు 44 నుంచి 49 సీట్లు, బీజేపీకి 21 నుంచి 25 సీట్లు వస్తాయని అంచనా వేసింది. కాగా, ఈ ఎగ్జిట్ పోల్స్‌ను ఆప్ తిరస్కరించింది. సర్వే సంస్థలు ఆప్ ప్రభుత్వ పనితీరును తక్కువగా అంచనా వేశారని విమర్శించింది. ఆప్ జాతీయ అధికార ప్రతినిధి రీనా గుప్తా మాట్లాడుతూ 'గతంలోనూ అంటే 2013, 2015, 2020ల్లోనూ మీరు ఏ ఎగ్జిట్ పోల్ చూసినా ఆప్‌నకు తక్కువ సీట్లు వస్తాయనే చెప్పారు. కానీ నిజమైన ఫలితాల్లో ఆప్‌కు అంతకంటే ఎక్కువ సీట్లు వచ్చాయి' అని తెలిపారు. కాగా, మరో వైపు బీజేపీ ఈ ఎగ్జిట్ పోల్స్‌ను స్వాగతించింది. పోల్స్‌ను మార్పునకు సూచనగా పేర్కొనారు

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

(మొదటి తరువాయి)

తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

(మొదటి తరువాయి)


పాల్గొని ఆడాలని సీఎం ఆకాంక్షించారు. టీ20 ప్రపంచకప్ సభ్యురాలైన ధృతి కేసరితో పాటు టీమ్ హెడ్‌కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ.10లక్షల చొప్పున నజరానాను సీఎం రేవంత్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా చైర్మన్ శివ సేనారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షహనవాజ్ ఖాసీం, సోని బాలా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

(మొదటి తరువాయి)

ఈ మూడు నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఈ మూడు నియోజవర్గాల్లో అధికార ఆప్‌కు చెందిన ముగ్గురు కీలక నేతలు పోటీచేయడంతో ఈ నియోజకవర్గాలపై ఆసక్తి నెలకొంది. మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషి, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఫలితం ఎలా ఉండబోతుందనే ఉత్కంఠ కొనసాగు తోంది. అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఈజీగా గెలుస్తారని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తుండగా ఈ రెండు నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పేవాళ్లు లేకపోలేదు. దీంతో ఈ మూడు నియోజకవర్గాల ఓటర్లు ఎలాంటి తీర్పునిచ్చారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో వరుసగా ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్న కేజ్రీవాల్ నాల్గవసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 2020లో 21వేల687 ఓట్ల మెజార్టీతో గెలిచిన కేజ్రీవాల్ ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఢిల్లీ మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి పర్వేష్ సింగ్ వర్మ పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి పోటీలో ఉండటంతో ఓట్లు చీలి బీజేపీ అభ్యర్థి గెలుస్తారనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు కొందరు వ్యక్తం చేస్తున్నారు. విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ అరవింద్ కేజ్రీవాల్‌ను మరోవైపు ఓటమి భయం వెంటాడుతుందనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ ఓడిపోతే మాత్రం రాజకీయంగా ఆయనకు గట్టి ఎదురుదెబ్బగా భావించాల్సి ఉంటుంది. ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. ఆమె ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ బలమైన అభ్యర్థిని నిలబెట్టడంతో ఆమెకు కొంత ఇబ్బంది ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అల్కాలంబ కాంగ్రెస్ నుంచి, రమేష్ బిదురి బీజేపీ నుంచి పోటీచేస్తున్నారు. రమేష్ బిదురి బీజేపీ నుంచి గతంలో ఎంపీగా పనిచేశారు. ముగ్గురు బలమైన అభ్యర్థులు కావడంతో ఈ నియోజకవర్గంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ కీలక నేత మనీష్ సిసోడియా ఈసారి తన నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ప్రతాప్‌గంజ్ నుంచి గత ఎన్నికల్లో పోటీచేసిన సిసోడియా ఈసారి జంగ్‌పుర నుంచి బరిలో దిగారు.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు ఈనెల నుంచే బియ్యం పంపిణీ.. కోటా బియ్యం కేటాయింపు..!!






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీకి రంగం సిద్ధమైంది. గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా లబ్దిదారులకు కొత్త కార్డులు ఇచ్చారు.కార్డులుళమ పొందిన వారందరికీ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అందుకు అవసరమైన కోటాను ఆయా జిల్లాలకు కేటాయించింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 63 మండలాలు, 14 పురపాలికలు, రెండు నగర పాలక సంస్థలు గ్రామ, వార్డు సభలు నిర్వహించి జాబితాలో ఉన్నవారి పేర్లను చదివి వినిపించారు. ఆ తర్వాత గతనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభించే లక్ష్యంతో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులుగా గుర్తించారు. ఉమ్మడి జిల్లాలోని 1,608 మందికి రేషన్ కార్డులు అందజేశారు. కొత్త కార్డుల్లో 9,663 యూనిట్లు (లబ్ధిదారులు) నమోదవగా ఈ నెల నుంచి వారికి బియ్యం పంపిణీ చేయనున్నారు.

**కొత్త కార్డులతో పెరిగిన బియ్యం కోట...**

కొత్త కార్డుల్లోని లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు ఉమ్మడి జిల్లాకు ఈ నెలలో 54.751 మెట్రిక్ టన్నుల బియ్యం కోటా పెరిగింది. మరోవైపు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన మిగతా లబ్దిదారులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కొత్త రేషన్ కార్డుల కోసం నాలుగు జిల్లాల్లో కలిపి 1,01,103 దరఖాస్తులు వచ్చాయి. అర్హులను గుర్తించే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి వచ్చే నెల నుంచి వారికి కూడా బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**త్వరలో పాత కార్డులో కొత్తగా పేర్లు చేర్చే అవకాశం...**

కరీంనగర్ సివిల్ సప్లై అధికారి నర్సింగరావు మాట్లాడుతూ గత నెలలో మండలాని ఒక గ్రామంలో పంపిణీ చేసిన రేషన్ కార్డుల్లోని లబ్దిదారులకు ఈ నెల నుంచే బియ్యం పంపిణీ జరుగుతుందని చెప్పారు. వచ్చే నెలకు కార్డులు, లబ్దిదారుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ, సభ్యుల పేర్ల చేర్చడం, అనర్హుల పేర్లు తొలగించడం నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు మీ-సేవ కేంద్రాల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికి ఇంకా తమ లాగిన్లోకి రాలేదని, ఈ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే నూతన సభ్యుల పేర్లను చేర్చుతామని చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్ కు వరద రాజేశ్వర్ రావు పరామర్శ





**వర్ధన్నపేట,ప్రజా స్వేచ్ఛ**

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్ధన్నపేట మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు పరామర్శించారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) ఇటీవలే అనారోగ్యం కారణంగా మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,దుప్పెల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు. మంచాల ఎల్లయ్య పాలాభిషేకం నిర్వహించారు.

# తల్లిదండ్రులకు చేతులు జోడించి ??
# నమస్కరించి చేసుకుంటున్న విన్నపం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారిప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు.క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుంది.పిల్లలకి బడిలో భయంలేదు.ఇంట్లో భయం లేదు.అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది.వాళ్ళే ఈ రోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు. అభం శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు.ఆ తర్వాత పోలీసు వారి చేతుల్లో పడి కోర్టులలో శిక్షలకి గురవుతున్నారు.గురువుని గౌరవించని సమాజం వినాశకాలానికి గురవుతుంది.ఇది నిజం.గురువంటే భయం లేదు మరియు గౌరవం లేదు. ఇక చదువు, సంస్కారం ఎట్లా వస్తుంది?కొట్టొద్దు!తిట్టొద్దు! బడికి రానివాడ్ని ఎందుకు రావట్లేవు అని అడగొద్దు! చదవాలని, హోమ్ వర్క్ అని, కొట్టినా తిట్టినా టీచర్లదే తప్పు! 5వ తరగతి నుండే కటింగు స్టైలు, చినిగిన జీన్స్ గోడల మీద కూర్చోవడం. వెళ్ళే వారిని వచ్చే వారిని కామెంట్స్ చేయడం. అరేయ్ సార్ వస్తున్నారురా! అని అంటే, వస్తే రానియ్ అనే పరిస్తితి.దరిద్రం ఏంటంటే, కొంతమంది తల్లి దండ్రులే మావాడు చదవకున్నా ఏమి కాదు, మావాడిని మాత్రం కొట్టవద్దు అంటున్నారు.ఇంకొక విషయం ఏమిటంటే ఎవరు బాబు నీకు కటింగ్ చేయించినది అంటే మా నాన్న సార్ అంటున్నారు. పెన్ను ఉంటే పుస్తకం ఉండదు,పుస్తకం వుంటే పెన్ను వుండదు. కొనరు, తెచ్చుకోరు. భయం ఉండాలని రెండు దెబ్బలు వేద్దామంటే ఎటునుంచి పోయి ఎటువస్తాదో అని భయం. ఇవన్నీ చూస్తుంటే పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా వుంది.కొట్టకుండా, తిట్టకుండా, భయం లేకుండా చదువు వస్తుందా...? భయం లేని కోడి బజారులో గుడ్డు పెట్టిందంట!అలానే ఉంది నేటి పిల్లల వ్యవహారం.స్కూల్లో తప్పుచేసినా కొట్టకూడదు, తిట్ట కూడదు, కనీసం మందలించ కూడదు ప్రేమతో చెప్పాలట.ఇదెలా సాధ్యమ్?మరి సమాజం ఎందుకు అలా చేయదు? మొదటి తప్పేకదా అని ఊరుకుంటుందా?మంచి నేర్పేవాళ్ళకి (స్కూల్లో) హక్కులుండవు. ప్రవర్తన మార్చుకో అని టీచర్ చిన్నప్పుడే కొడితే నేరం. వాడు పెద్దయ్యాక అదే తప్పు చేస్తే మరణం.తల్లిదండ్రులకు నా మనవి. పిల్లల్లో మార్పు కేవలం ఉపాధ్యాయుల తోనే జరుగుతుంది. ఎక్కడో ఒకటో అరో ఒకరిద్దరు టీచర్లు చేసిన తప్పులకు, అందరి ఉపాధ్యాయులకు ఆపాదించవద్దు.90 శాతం టీచర్లు పిల్లలు బాగుండాలనే వ్యవహరిస్తారు.ఇది యదార్థం. ఇకనైనా ప్రతీ చిన్న విషయానికి టీచర్లను నిందించవలదు.మేము చదువుకునే రోజుల్లో కొంతమంది టీచర్లు మమ్మల్ని కొట్టేవారు.అయినా ఏనాడు మా పేరెంట్స్ వచ్చి టీచర్లను నిలదీయలేదు. మా బాగు కోసమే అని అనుకునేవారు.ముందుగా తల్లి దండ్రులు టీచర్ అంటే గౌరవం, భయం ఉండేటట్లు పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలని మనవి.తల్లి తండ్రులు ఒక్కసారి మీ పిల్లల భవిషత్ పై ఆలోచించండి..పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60 % , కానీ 40% మాత్రం తల్లి దండ్రులే..!??పిల్లల్ని గారాబం శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.. పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢ నమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమ వారిని చాలా వరకు బద్దకస్తుల్ని చేస్తూ వారిని నాశనం చేస్తున్నారు.

**ఇప్పుటి తరం 70% పిల్లలు..**

-తల్లిదండ్రులు కారు, బండి శుభ్రం మంటే తుడవరు.
-మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు.
-లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు.
-కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.
-రాత్రి 10 గంటలలోపు పడుకుని, ఉదయం 6 లేదా 7 గంటలలోపు నిద్ర లేవరు.
-గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు.
-తిడితే వస్తువులను విసిరి కొడతారు. ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ , నూడుల్స్, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు.
-మైనర్ పిల్లలకి బైక్లు ఇవ్వడం వారు ఆక్సిడెంట్లకు చేయడం కేసులలో ఇరుక్కోవడం
-ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.
-ఇల్లు ఊడ్చమంటే కోపాలు వచ్చేస్తున్నాయి.
-అతిథులు వస్తే కనీసం గ్లాసేడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచనలేని అమ్మాయిలు కూడా ఉన్నారు.
-20 సంవత్సరాలు దాటినా చాలామంది ఆడపిల్లలకు వంట చేయడం రాదు.
-బట్టలు పద్ధతిగా ఉండాలంటే ఎక్కడలేని కోపం వీరికి.
-కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింత పోకడలు.
-వారిస్తే వెర్రి పనులు.
-మనమే పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు.

పై వాటికి కారణం మనమే. ఎందుకంటే మనకు అహం,పరువు మరియు ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి.చూసేవాళ్లకు మనం మంచి హొదాలో ఉండాలి. రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం.గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు..వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది కష్టం గురించి తెలిసేలా పెంచండి.కష్టం, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే.. వారికి జీవితం విలువ తెలియదు.ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వలన కొందరు యువత 15 ఏళ్లకే ప్రేమ - దోమ అనటం,సిగరెట్స్, మందు, బెట్టింగ్, డ్రగ్స్, దొంగతనాలు, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.మరికొంతమంది సోమరిపోతులా తయారవుతున్నారు..అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు..ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లి దండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు..భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు..మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం. కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.కాలేజీ పిల్లలయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫిన్, లంచ్ చిన్న బాక్సు రైస్.. చాలామంది ఫ్రూట్స్ అసలు తినరు.గర్భవతులైన తరువాత వారి బాధలు వర్ణనా తీతం. టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవడం, 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి. అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు..03వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు.05వ తరగతి వారికి అల్సర్, బీపీలు.10 వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తున్నాయి..వీటన్నికి కారణం మనం. మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచక పోవడమే. అందుకే తల్లి దండ్రులు మారాలి.ఒపటి సమాజానికి ఏమి నేర్పుతున్నామో ఒక్కసారి ఆలోచన చేయండి. సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి...?కేవలం గుడికి , దర్గా లకు వెళ్లి పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము. అది మాత్రమే కాదు.

**సాంప్రదాయం అంటే అలా అనుకోవడం కొంత పొరపాటు..**

పిల్లలకు..

- బాధ్యత,మర్యాద,గౌరవం,కష్టం,నష్టం, ఓర్పు, సహనం,దాతృత్వం,ప్రేమ ,అనురాగం,సహాయం,సహకారం,నాయకత్వం,మానసిక ధృఢత్వం,కుటుంబ బంధాలు,దైవ భక్తి,దేశ భక్తి కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి..మంది కోసం బ్రతకద్దు మన ఆరోగ్యం, మన ఆనందం కోసం బ్రతుకుదాం. ఇవన్ని అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక స్పృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం..భావితరాల పిల్లల కోసం ,పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపై కలదు.చదివిన వారందరి విన్నపం... దయచేసి మీ మిత్రులకు బంధువులకు షేర్ చేయండిఈ మేసేజ్ చదివి అందరూ మారిపోతారు అని నేను అనుకోవడం లేదు....కనీసం ఒక్కరు అయిన మారుతారని ఉద్దేశంతో ఈ మేసేజ్ పెడుతున్నాను

ఇట్లు

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

# చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లకై పార్లమెంటులో బిల్లు పెట్టాలి !



కోదూరు చంద్రయ్య కుమ్మర గారు కన్వీనర్ బీసీ కే యు పి ఎస్ టిఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



కదార్ల నరసయ్య గారు కో కన్వీనర్ బీసీకేయుపిఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



కే ఏ నర్సింహులు గారు BCKUPS TS కరీంనగర్ జోన్ కన్వీనర్



మూల భాస్కర్ గౌడ్ గారు బి సి కే ఐపీఎస్ టీఎస్ కో కన్వీనర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



ఆడేపు లక్ష్మీనారాయణ గారు కన్వీనర్ మంచిర్యాల జిల్లా బీసీ కేయూపిఎస్





ప్రజా స్వేచ్ఛ

లేదంటే తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి గట్టి గుణపాఠం చెప్పవలసి వస్తుంది.


బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ న్యాయమూర్తి శ్రీ తరిగొప్పుల మహేందర్ గారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన 78 సంవత్సరాల లో 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీ కులాల వారికి చట్టసభల్లో రిజర్వేషన్లు ఏర్పరచకుండా అగ్ర నాయకులు అగ్రకులాల వారు అణచివేస్తూ వచ్చినారు బిజెపి పార్టీ ఏర్పడి 40 సంవత్సరాలు గడిచిపోయినాయి బీసీ కులాల వారికి బిజెపి పార్టీ కూడా చట్టసభల్లో బిసి రిజర్వేషన్లపై మరియు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ల పెంపుకై ప్రయత్నం చేయకుండా పరిపాలన గడిచిపోతున్నది. 16 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి పార్టీ పరిపాలన చేస్తూ వస్తున్నది ఆరు సంవత్సరాలు వాజ్పేయి గారు పరిపాలించారు ఇప్పుడు నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాలుగా పరిపాలన చేస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా బీసి కులాల వారికి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని విద్యా ఉద్యోగాలలో బీసీ కులాల వారికి అమలు చేస్తున్న 27% రిజర్వేషన్ను 50 శాతానికి పెంచాలని గత ఏడాది 2023 చివరలో హడావిడిగా పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి మహిళలకు 33% బిల్లును ఆమోదించడం జరిగినది అందులోనూ బీసీ కులాల మహిళలకు సబ్కోటగా 50% రిజర్వేషన్లు కల్పించడానికి మొన్న 31వ తేదీ నుండి జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించి బీసీ కులాల వారిని రాజకీయంగా ఎదగడానికి తోడ్పడాలని మహేందర్ గారు కోరినారు లేనియెడల భవిష్యత్తులో జరిగే తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి పూర్తి వ్యతిరేకత ఏర్పడుతుందని కనీస స్థానాలు కూడా గెలవలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నాము. మొన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశంలోని 80 కోట్ల బీసీ కులాల జనాభాకు కేవలం 2500 కోట్లు మాత్రమే కేటాయించడం వలన ఒక్కొక్కరికి ఏడాదికి 30 రూపాయలు కేటాయించినట్లు అయినది ఈ 30 రూపాయలలో రోజుకు 15 పైసలు వాడుకునే పరిస్థితి ఏర్పడినది ఇది చాలా అన్యాయం బిజెపి పార్టీ అధినాయకులు ఈ తప్పులను సవరించుకోకపోతే భవిష్యత్తులో గట్టి గుణపాఠం చెప్పవలసి వస్తుందని తరిగొప్పుల మహేందర్ గారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ శ్రీ కె ఏ నరసింహులు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ కోడూరి చంద్రయ్య గారు కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మూల భాస్కర్ గౌడ్ గారు మంచిర్యాల జిల్లా బీసీ కేయూపిఎస్ కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు మహిళా విభాగం కన్వీనర్ మూల రేణుక భాస్కర్ గౌడ్ గారు జన్నారంమండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు అయిలవేణి రవి గారు జన్నారం మండలం పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న గారు జన్నారం మండలం టూ వీలర్స్ మెకానికుల సంఘం అధ్యక్షుడు బాలిన మధుగారు తదితరులు పాల్గొన్నారు

## సంపాదకీయం

# పన్ను రాయితీలతో ఆర్థికాభ్యుదయమా?

పాత పార్లమెంట్ భవనంలోని రీడింగ్ రూమ్ పై భాగంలో వివిధ సంస్థానాధీశుల రాచరిక చిహ్నాలు కనపడతాయి. స్వాతంత్ర్యం రాకముందు ఈ రీడింగ్ రూమ్ సంస్థానాధీశుల ఛాంబర్‌గా ఉండేది. రాజులు పోయారు, రాచరిక చిహ్నాలు పోయాయి. స్వాతంత్ర్యం తర్వాత సామాన్యులు పార్లమెంట్‌లో ప్రవేశించడం ప్రారంభమైంది. పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలు సైకిల్‌పై కూడా పార్లమెంట్‌కు వచ్చేవారు. మరి ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి? సంస్థానాధీశులకు బదులు ఇప్పుడు కోట్లకు పడగెత్తినవారు పార్లమెంట్‌లో ప్రవేశిస్తున్నారు. తెలుగుదేశం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌పై పార్లమెంట్‌కు వస్తే అది ఒక అరుదైన దృశ్యంలా కనిపిస్తోంది. అసలు సంపన్నులు కాని వారు పార్లమెంట్ సభ్యులు కావడం అరుదుగా మారింది. 18వ లోక్‌సభలో 93 శాతం మంది ఎంపీలు కోటీశ్వరులైతే, కోటీశ్వరులు కానివారు పార్లమెంట్‌కు రావడం అసాధ్యమని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ తెలిపింది. రూ.10 కోట్లకు పైగా ఆస్తులు సంపాదించిన ఎంపీలు 42 శాతం మంది ఉన్నారు. లోక్‌సభ పరిస్థితి ఈ విధంగా ఉంటే, రాజ్యసభలో సంపన్నులు కానివారు ప్రవేశించడం అతి కష్టంగా మారింది. మొత్తం రాజ్యసభ సభ్యుల ఆస్తుల సగటు విలువ రూ.87 కోట్లు దాటితే బీజేపీకి చెందిన 90 మంది రాజ్యసభ ఎంపీల ఆస్తుల విలువ రూ.37 కోట్లకు పైగా ఉంటుంది. పట్టణాల్లో నివసించేవారి సగటు ఆస్తుల విలువ కంటే ఎంపీల ఆస్తులు 27 రెట్లు ఎక్కువ ఉంటుందని ఒక అధ్యయనం పేర్కొంది. భారతదేశంలో సంపన్నులూ%-%మధ్యతరగతికీ మధ్య సంపద విషయంలో వ్యత్యాసం చట్టసభల్లోనే స్పష్టంగా కనబడుతుంది. ఒకప్పుడు కేవలం రూ. 10 కోట్లతోనే దేశం మొత్తం ఎన్నికలు జరిగేవి. ఇప్పుడు వేల కోట్లు ఎన్నికల్లో ప్రవహిస్తున్నాయి. సంపన్నులకు అన్ని రకాల రాయితీలు, లక్షల కోట్ల రుణాలు, ప్యాకేజీలు, నల్లధనం పెంచుకునేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. వారు ఎన్నికలను ప్రభావితం చేసేందుకు, చట్ట సభల్లో ప్రవేశించేందుకు దోహదం చేస్తుంటే, సామాన్యులను శాంతింపచేసేందుకు రేషన్‌తో పాటు రకరకాల ఉచితాలు, పథకాలు, మహిళా సమ్మాన్ యోజన వంటి తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఇదీ మన దేశ రాజకీయాల్లో పరిఢవిల్లుతున్న ప్రజాస్వామ్యం కేవలం సైద్ధాంతిక నిర్ణయాల ద్వారా భావోద్వేగాలను రేకెత్తించి మధ్యతరగతిని ఆకట్టుకోవడం సాధ్యపడదని బీజేపీ గ్రహించినట్లు కనిపిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ చట్టం, రామమందిర నిర్మాణం వంటివి ఎన్ని జరిగినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి అంతగా ప్రయోజనం కలగలేదు. ఏమీ ఖర్చుపెట్టకుండానే, రకరకాల పన్నుల ద్వారా వారి జేబులకు కత్తెర వేస్తూ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ, నిత్యావసర వస్తువులు ఆకాశానికి పెరిగిపోయినా విస్మరిస్తూ ఉంటే మధ్యతరగతి ఎంతకాలం మౌనం పాటిస్తారు? మెజారిటీ జీఎస్టీ వసూళ్లు మధ్యతరగతి నుంచే లభిస్తున్నాయని ఒక అంచనా. స్కూలు ఫీజుల్లో కూడా జీఎస్టీ వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. కార్పొరేట్లు చెల్లించే పన్నులకంటే వ్యక్తిగత పన్నుల వసూళ్లు దాదాపు రూ. 2లక్షల కోట్లు ఎక్కువ. వ్యక్తిగత పన్నుల వసూళ్లు 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్లు 7 శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలే. ఉదాహరణకు 2019 సెప్టెంబర్‌లో కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టిన సంపన్నులను ఏమీ చేయడం లేదనే ఒక అభిప్రాయం నెలకొని ఉన్నది. కార్పొరేట్లు తాము ఆర్జించిన మొత్తాన్ని పెట్టుబడులు పెడతారని, ఉద్యోగాలు కల్పిస్తారని ప్రభుత్వం ఆశించింది కాని అది జరగలేదు సరికదా. వారు తమ ఖజానాలు నింపుకున్నారు. గత దశాబ్దంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం రీత్యా మధ్యతరగతి తమ ఆదాయాలు పెరగకపోవడాన్ని గమనించారు. వచ్చిన డబ్బులన్నీ మళ్లీ ఏదో రూపేణా లాగేసుకుంటున్నట్లు వారు గమనించారు. బహుశా అన్ని విధాల నష్టపోతున్నది మధ్యతరగతి వారేనన్న అభిప్రాయం గత కొద్ది సంవత్సరాలుగా నెలకొని ఉన్నది. ఆ మధ్యతరగతిని శాంతింపచేయడం కోసమే రెండు రోజుల క్రితం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు స్పష్టమవుతోంది. పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశంలోని మధ్యతరగతి ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే ఆర్థిక ప్రగతి సుసాధ్యమవుతుందని ప్రకటించారు. 'ఈ దేశ మధ్యతరగతి ప్రజలు, పేదలకు లక్ష్మీదేవి ఆశీర్వాదం లభిస్తుందని ఆశిస్తున్నాను..' అని బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజే మోదీ మీడియాతో అన్నారు. బీజేపీ పట్ల మధ్యతరగతిలో ఒక రకమైన ఉదాసీనత పెరుగుతూ వస్తోంది. ఈ విషయం గ్రహించినందువల్లే బీజేపీ తన మార్గాన్ని మార్చుకుంది. ఒకప్పుడు ఉచితాలను వ్యతిరేకించిన మోదీ రాష్ట్రాల ఎన్నికల్లో ఉచితాలను ప్రకటించడానికి అనుమతించారు. ఇప్పుడు మధ్యతరగతిని కూడా ఆకట్టుకోవడం తప్పనిసరి అని బీజేపీ గ్రహించింది. ఢిల్లీ ఎన్నికలను మాత్రమే కాదు, రాబోయే ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని దేశ వ్యాప్తంగా తన ఆర్థిక విధానాలపై అభిప్రాయాన్ని మార్చేందుకు మోదీ ప్రయత్నాలు ప్రారంభించినట్లు స్పష్టమవుతోంది. 'నేను కూడా మనిషిని. తప్పులు చేయడం సహజం. నేనేమీ దేవుడిని కాదు..' అని జనవరి మొదటి వారంలో ఒక పాడ్‌కాస్ట్‌లో నరేంద్రమోదీ అనడంలో అంతరార్థం ఆయన తదుపరి చర్యల్లో కనపడుతోంది. గత పదేళ్లుగా లేని ఆదాయపన్ను మినహాయింపులను ప్రకటించడం ఇందుకు నిదర్శనం. మొత్తానికి మోదీ, ఆయన బృందం తమ తప్పులు సరిదిద్దుకోవడానికి పెద్దగా సమయం తీసుకోరని, రాజకీయంగా పట్టుకోల్పోకుండా చూడడమే వారి ప్రధాన లక్ష్యమని స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే గిగ్ వర్కర్లతో సహా తమ ఓటు బ్యాంకుతో ముడివడి ఉన్న పలు వర్గాలను సంతృప్తిపరిచేందుకు త్వరితంగా చర్యలు చేపట్టేందుకు ప్రయత్నించింది. ఒక్క బీమా రంగంలో వంద శాతం పెట్టుబడులను అనుమతించడం తప్ప ఏ రంగంలోనూ విధానపరమైన మార్పులు చేయలేదు. అభివృద్ధి పగ్గాలను ప్రైవేట్ రంగానికి అప్పగించాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు తయారు చేసిన ఆర్థిక సర్వే చెప్పినప్పటికీ ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం ఆచితూచి చర్యలు తీసుకుంది.

# సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !



పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యాంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకోలేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి

బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది.

# బీసీ రిజర్వేషన్లు




రాష్ట్ర అసెంబ్లీలో కులగణన నివేదిక ఆమోదం పొందింది. బీసీ రిజర్వేషన్ల తీర్మానాన్ని కేంద్రానికి సిఫారసు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలో ప్రకటించారు. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో బిల్లుపెట్టి నేరుగా అమలుచేయాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. సర్కారీ సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వేకు అసెంబ్లీ గ్రీన్ సిగల్ ఇచ్చిన తరుణంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ అవసరం.

తెలంగాణలో చేపట్టిన కులగణనను దేశవ్యాప్తంగా చేపట్టాలని సభ డిమాండ్ చేసింది. 'ఎందరో సీఎంలకు ఈ అవకాశం రాలేదు..నాకు వచ్చింది. ఫిబ్రవరి నాలుగును ఇక నుంచి సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తాం' అని సీఎం ప్రకటించారు. రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న బీజేపీ కేంద్ర సర్కారు, దీనికి ఒప్పుకుంటుందా? ఇదొక ప్రశ్న. కాగా అసెంబ్లీలో తీర్మానం చేసి తప్పించుకునే ప్రయత్నం రేవంత్ సర్కారు చేస్తున్నదనే విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి. జనాభా లెక్కలపై అసెంబ్లీలో కేంద్రంలోని మోడీ సర్కారుపై సీఎం నిప్పులు చెరగడం చర్చనీయాంశ మవుతున్నది. 2011 జనాభా లెక్కలు తప్పితే, దేశంలో మరే అధికారిక లెక్కలూ లేవని ఆగ్రహం వ్యక్తంచేశారు కూడా. 2021లో జనాభా లెక్కలు సేకరించలేదనీ, అది బీసీల హక్కులకు నష్టం కాదా? అని ప్రశ్నిస్తున్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రధానంగా ఓటరు జాబితాల ఆధారంగా బీసీ రిజర్వేషన్లను స్థిరీకరించాయి. అయితే ఒడిషా ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. బీహార్, కర్నాటక రాష్ట్రాలు మాత్రం కులసర్వే చేపట్టాయి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా కల్పిస్తున్నారు. బీసీలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే కొన్ని ఇస్తున్నాయి. గతంలో లాటరీ పద్ధతిలో, ర్యాండమ్‌గా ఎంపిక చేసే తదితర అశాస్త్రీయ పద్ధతుల్లో రిజర్వేషన్లు అమలుచేస్తుండగా, ప్రతిసారి వాటిపై న్యాయ వివాదాలు తలెత్తడం పరిపాటైంది. ఈ రిజర్వేషన్లు కర్నాటకకు చెందిన కె.కృష్ణమూర్తి, మహారాష్ట్రకు చెందిన వికాస్‌రావు గవిళి కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ట్రిపుల్ 'టీ' పేరిట మార్గదర్శకాలిచ్చింది. మొదటిది ప్రతి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ రిజర్వేషన్ల అమలు, ఫలితాలపై అధ్యయనం చేసేందుకు పూర్తిస్థాయి రాజ్యాంగబద్ధమైన డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. రెండోది జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లను స్థిరీకరించాలి, మూడోది రిజర్వేషన్లు కూడా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కలిపి మొత్తం యాభై శాతం మేరకు మించకూడదు. ఆ మార్గదర్శకాలను పాటించని ఏ రాష్ట్రంలోకూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ రిజర్వేషన్లు అమలుచేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా తేల్చిచెప్పింది. ఈ నిబంధనలను పాటించని గుజరాత్, మహారాష్ట్రతోపాటు పలు ర్టాష్టాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను సైతం దేశ అత్యున్నత న్యాయస్థానం రద్దుచేసింది. సిఫారసులు లేకుంటే బీసీ రిజర్వేషన్ స్థానాలన్నింటినీ జనరల్‌గా మార్చాలని ఆదేశించింది.

ప్రస్తుత పరిస్థితుల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందేనని ప్రతిపక్షాలు పట్టుపడుతున్నాయి. నలభై రెండు శాతం రిజర్వేషన్లను ఉపకులాలవారీగా కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సర్కారుకు అల్టిమేటం ఇస్తున్నాయి. అలాకాకుండా పార్టీపరంగానే రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పూనుకుంటే, తీవ్రస్థాయి పరిణామాలు ఎదుర్కొవాల్సి రావచ్చు. కులగణన చేశాం, క్యాబినెట్‌లో తీర్మానించాం, అసెంబ్లీలో ఆమోదించాం, ఇక తమ పని అయిపోందని రేవంత్ సర్కారు కనుక చేతులు దులుపుకోవాలని భావిస్తే తప్పులో కాలేసినట్టే. అసెంబ్లీలో చెప్పినట్టుగా అఖిలపక్షం నిర్వహించి, అవసరమైతే ఢిల్లీ తీసుకెళ్లి మోడీ సర్కారుపై ఒత్తిడి తేవాలి. మెడలు వంచైనా సరే రిజర్వేషన్లను జనం ముంగిళ్లకు చేర్చాలి. వాటికి రాజ్యాంగ రక్షణ ఉండేలా చూసుకోవాలి.

1948 జనగణన చట్టం ప్రకారం జనగణన, కులగణన చేసే అధికారం కేవలం కేంద్రానిదే. ఇటీవల బీహార్ సర్కారు చేపట్టిన కులగణన కోర్టుకెక్కడమే నిదర్శనం. కులగణన కమిషన్ వేసి లెక్కలు తీసిన తెలంగాణ ప్రభుత్వం, అసెంబ్లీలో బిల్లుపెట్టి నేరుగా రిజర్వేషన్లను అమలు చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. గత పదేండ్లలో పంపిన పలు తీర్మానాలను మోడీ సర్కారు తుంగలో తొక్కిన విషయాన్ని గుర్తుచేస్తున్నది.

విద్యా, ఉద్యోగాల్లో ఉన్న రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లోనూ ప్రవేశపెట్టాలని చెబుతున్నది. రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి తమిళనాడు తరహాలో బీసీలకు రిజర్వేషన్లను తెలంగాణలోనూ అమలుచేసే వీలుంది.

# బిజినెస్

## మార్కెట్‌లో ఆ రెండు ఈవీ స్కూటర్ల మధ్యే ప్రధాన పోటీ..

### మైలేజ్ విషయమే అసలు సీక్రెట్



ఓలా ఎలక్ట్రిక్‌కు సంబంధించిన మూడో తరం ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇటీవల లాంచ్ చేశారు. వీటిలో నాలుగు మోడళ్లు ఉన్నాయి. ఎస్1 ఎక్స్, ఎస్1 ఎక్స్ ప్లస్, ఎస్ 1 ప్రో, ఎస్ 1 ప్రో ప్లస్. అయితే ఈ స్కూటర్లు టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీకు గట్టి పోటీనిస్తాయి. టాప్ టైర్ ఎస్1 ప్రో ప్లస్ 4680 భారత్ సెల్స్‌తో 5.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 320 కి.మీ పరిధిని క్లెయిమ్ వాస్తవ ప్రపంచ పరిధి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ స్కూటర్ 17.4 బీహెచ్‌పీతో మంచి శక్తిని అందిస్తుంది. ఈ స్కూటర్ 2.1 సెకన్లలో 0 నుండి 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ 141 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోతుంది ఐక్యూబ్ ఎస్‌టీకు సంబంధించిన టాప్ మోడల్ 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 5.9 బీహెచ్‌పీ, 33 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ స్కూటర్ 4.2 సెకన్లలో 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని చేరుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ గరిష్టంగా 82 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ వాస్తవ ప్రపంచ శ్రేణి 110 కిలో మీటర్లను పేర్కొంటున్నారు. అలాగే ఈ స్కూటర్ 0 నుంచి 80 శాతం వరకు ఛార్జింగ్ చేయడానికి దాదాపు 4 గంటల 18 నిమిషాలు పడుతుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్‌లో డ్యూయల్ ఏబీఎస్, ముందు, వెనుక టైర్స్‌పై ట్విన్ డిస్క్ బ్రేక్‌లు, మెరుగైన స్టాపింగ్ పవర్ కోసం బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ వంటి సెగ్మెంట్ ఫస్ట్ ఫీచర్లు ఉన్నాయి. రైడర్లు హైపర్, స్పోర్ట్స్, నార్మల్, ఎకో నాలుగు రైడింగ్ మోడ్‌ల నుంచి ఎంచుకోవచ్చు. ఓలా ఎలక్ట్రిక్ ఇంకా అన్ని వివరాలను వెల్లడించనప్పటికీ, ఈ అద్భుతమైన లక్షణాలు ఎస్1 ప్రో పల్స్‌ను పనితీరు-ఆధారిత ఎంపికగా ఉంచుతాయి.

## పసిడి డిమాండ్‌కు ధరల దెబ్బ

### -ఈ ఏడాది అమ్మకాలు తగ్గొచ్చు
### -డబ్ల్యుజిసి అంచనా



ముంబయి

: ఈ ఏడాది బంగారానికి డిమాండ్ తగ్గొచ్చని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) అంచనా వేసింది. ఇందుకు అధిక బంగారం ధరలే కారణమని డబ్ల్యుజిసి ఇండియా ప్రతినిధి సచిన్ జైన్ పేర్కొన్నారు. గతేడాది బంగారం వినియోగం తొమ్మిదేండ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. ఈ ఏడాది 700-800 మెట్రిక్ టన్నుల పసిడికి డిమాండ్ ఉండొచ్చన్నారు. గతేడాది ఇది 802.8 టన్నులుగా చోటు చేసుకుంది. 2015 తర్వాత ఇదే అత్యధిక అమ్మకాలన్నారు. రికార్డ్ స్థాయిలో పెరుగుతున్న బంగారం ధరలు మొదట ఆభరణాల వినియోగదారులను ప్రభావితం చేస్తాయన్నారు. వరుసగా పెరుగుతున్న ధరలు డిమాండ్‌ను దెబ్బతీయనున్నాయన్నారు. దేశీయంగా బుధవారం బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర రూ.84,399కి చేరింది. 2024లోని ధరతో పోల్చితే 21 శాతం పెరిగింది. అమెరికా టారిఫ్ యుద్ధ భయాలతో 2025లో ఇప్పటివరకు 10 శాతం ఎగిశాయి. ఆభరణాలను కొనుగోలు చేసే కుటుంబాలకు ఒక నిర్ణీత బడ్జెట్ ఉంటుందని, బంగారం ధరల పెరుగుదలతో సమానంగా వారి బడ్జెట్ పెరగదని సచిన్ జైన్ తెలిపారు. దేశంలోని మొత్తం బంగారం డిమాండ్‌లో ఆభరణాల వాటా దాదాపు 70 శాతంగా కాగా.. మిగితా 30 శాతం పెట్టుబడి డిమాండ్‌గా ఉంది.

## ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఏది బెస్ట్..?




నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 2025-26 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎటుకంటే ఈ విధానంలో హెచ్‌ఆర్‌ఏ, ఈఎల్‌ఎస్‌ఎస్, ఐదేళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్ చేసుకునే వీలుండదు.బడ్జెట్ లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5 లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమియాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2 లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు హెచ్ఆర్ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఆదాయపు పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఏడాదికి రూ.12.75 లక్షల వరకూ సంపాదించే వారికి కొత్త ఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది.

## పోప్, నువ్వు ప్రార్థన మొదలు పెట్టుకో

### -కోహ్లీని దారుణంగా ట్రోల్ చేసిన ప్యాట్ కమిన్స్!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఫామ్ లో లేదన్న సంగతి తెలిసిందే. పరుగులు చేయలేక ఇబ్బంది పడుతున్నాడు. రీసెంట్ గా ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలోనూ నిరాశపరిచాడు. అయితే సాధారణంగా ఆస్ట్రేలియాతో సిరీస్ అంటే ప్రతీసారి రెచ్చిపోయి ఆడుతుంటాడు కోహ్లీ. కానీ ఈ సారి మాత్రం విఫలమైపోయాడు. ఈ నేపథ్యంలో తాజాగా విరాట్ ను ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ టీజ్ చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఓ యాడ్ ను షూట్ చేశారు. అందులో కమిన్స్ షేవింగ్ చేసుకుంటూ అద్దంలో తనని తాను చూసుకుంటూ కనిపించాడు. ఇదే సమయంలో పలువురు స్టార్ ప్లేయర్లనూ టీజ్ చేశాడు. బెన్ స్టోక్స్, క్వింటన్ డికాక్, పోప్, కోహ్లీపై సరదాగా సైటర్లు వేశాడు. 'హాయ్ కోహ్లీ.. నువ్వు ఇలా నెమ్మదిగా ఆడటం ఇప్పటి వరకు చూడలేదు. చాలా నెమ్మదిగా ఆడావు'.. 'పోప్, నువ్వు ప్రార్థన మొదలు పెట్టుకో' అంటూ కామెడీ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియోనే నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతోంది. గతంలో అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా నిర్వహించిన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ లో స్లోవర్ షార్టెస్ట్ డెలివరీతో ఔట్ చేశాడు. ఈ పోరులో 63 బంతులు ఎదుర్కొన్న విరాట్ కోహ్లీ 54 పరుగులు మాత్రమే చేశాడు. అలానే ఈ మ్యాచ్ లో 10 ఓవర్లు వేసిన కమిన్స్.. 34 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. పలు వ్యక్తిగత కారణాలతో లంక పర్యటనకు దూరమైన ప్యాట్ కమిన్స్.. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా అందుబాటులో ఉండదని తెలుస్తోంది. అతడు చీలమండ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు ఆసీస్ కోచ్ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. ఒకవేళ కమిన్స్ ఈ ట్రోఫీ ఆడకపోతే స్టీవ్ స్మిత్ లేదా ట్రావిస్ హెడ్‌లో ఒకరు కెప్టెన్ గా వ్యవహరించే అవకాశముంది.

## టీ20ల్లో రషీద్ ఖాన్ నయా ప్రపంచ రికార్డు

### 632 వికెట్లు పడగొట్టిన పిన్న వయస్కుడు



ప్రపంచ క్రికెట్‌లో తాజాగా ఓ అరుదైన ఘనత నమోదైంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతోన్న %బూ%20 లీగ్‌లో ఈ రికార్డును సాధించాడు 26 ఏళ్ల స్టార్ క్రికెటర్?. ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న రషీద్, పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టీ20ల్లో (అంతర్జాతీయ ం లీగ్‌లు) కలిపి 633 వికెట్లను పడగొట్టాడు. ఇందులో అఫ్గాన్ తరఫున మాత్రమే 161 వికెట్లు తీశాడు. మిగిలిన 472 వికెట్లు డొమెస్టిక్ క్రికెట్?తో పాటు వివిధ లీగుల్లో పడగొట్టినవే కావడం విశేషం. ఇదిలా ఉండగా, 461 మ్యాచుల్లో 18.08 సగటుతోనే అత్యధిక వికెట్లను పడగొట్టి రషీద్ ఈ రికార్డును సాధించాడు. అయితే వెస్టిండీస్ మాజీ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 582 మ్యాచుల్లో 24.40 సగటుతో 631 వికెట్లు పడగొట్టాడు. "పదేళ్ల ముందు నేను ఈ రికార్డును సాధిస్తానని అస్సలు అనుకోలేదు. టేబుల్‌లో టాపర్‌గా నిలిచినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. డీజే (డ్వేన్ బ్రావో) టీ20ల్లో అత్యుత్తమ బౌలర్. తనను అధిగమించడాన్ని నేను ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. మున్ముందూ కూడా ఇలానే కొనసాగేందుకు నేను ప్రయత్నిస్తాను" అని రషీద్ మ్యాచ్? తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అఫ్గానిస్థాన్? జట్టులో కీలక ప్లేయర్?గా రాణిస్తున్న రషీద్‌కు ప్రపంచవ్యాప్తంగానే కాకుండా భారత్‌లోనూ ఫుల్? ఫ్యాన్? ఫాలోయింగ్? ఉంది. 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రషీద్ ఖాన్ గత 9ఏళ్లుగా తమ టీమ్?కు ఎన్నో గొప్ప విజయాలను అందించాడు. ముఖ్యంగా తెలుగులోనూ మంచి ఫ్యాన్? బేస్? సొంతం చేసుకున్నాడు. ప్రముఖ ఐపీఎల్? ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇతడు చాన్నాళ్లు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ పెళ్లి వేడుకకు అఫ్గాన్ క్రికెట్ బోర్డు సీఈఓ నసీబ్ ఖాన్‌తో పాటు సీనియర్ ఆటగాళ్లు మహమ్మద్ నబీ, ముజీబ్ అర్ రెహ్మాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ తదితరులు హాజరయ్యారు.

# స్పోర్ట్స్

## ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2 పొజిషన్?కు అభిషేక్

### జెట్ స్పీడ్‌లో ఏకంగా 38 స్థానాలు దూసుకెళ్ళాడు



ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్?లో అదరగొట్టిన సన్?రైజర్స్ హైదరాబాద్? క్రికెటర్ అభిషేక్ శర్మ తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకెళ్లాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఐదో టీ20లో సెంచరీ సాధించిన ఈ యంగ్ ప్లేయర్?, 829 పాయింట్లతో ఈ ర్యాంక్?కు చేరుకున్నాడు. అయితే టాప్ పొజిషన్?లో మాత్రం 855 పాయింట్లతో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. ఇక తర్వాతి స్థానాల్లో తిలక్ వర్మ (803 పాయింట్లు), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా' నిలిచిన బౌలర్ వరుణ్ చక్రవర్తి కూడా ఐసీసీ ర్యాంకుల్లో టాప్ పొజిషన్?కు చేరుకున్నాడు. మూడు స్థానాలను మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌ను సాధించాడు. అయితే ఈ లిస్ట్?లో వెస్టిండీస్? బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లు) అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్ల పరంగా ఒకే పొజిషన్?లో ఉన్నప్పటికీ, కొద్దిపాటి తేడాతో రషీద్ రెండు స్థానంలో నిలిచాడు. ఇక 671 పాయింట్లను సాధించిన యంగ్ క్రికెటర్? రవి బిష్ణోయ్ ఈ ర్యాంకింగ్స్?లో నాలుగు ర్యాంకులను ఎగబాకి ఆరో ప్లేస్‌కు చేరుకున్నాడు. మరోవైపు టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను తాజాగా ఐసీసీ అప్‌డేట్ చేసింది. ఈ క్రమంలో బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్? జస్‌ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో బుమ్రాతో పాటు రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. 745 పాయింట్లతో జడ్డూ తొమ్మిదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.ఇక బ్యాటర్ల విషయానికొస్తే, ఇంగ్లాండ్? స్టార్ క్రికెటర్ జో రూట్ 895 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో కేవలం ఇద్దరు టీమ్?ఇండియా బ్యాటర్లు మాత్రమే ఉండటం గమనార్హం. యశస్వి జైస్వాల్ 847 పాయింట్లతో నాలుగో ప్లేస్?ను సాధించగా, 739 పాయింట్లతో రిషభ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు.



## మొదటిసారి చైతూ రెండో వివాహం పై స్పందించిన సమంత..

### -ఒక్కసారిగా అలా అనేసింది ఏంటి?

మయోసైటీస్ వ్యాధి బారిన పడిన ఈ ముద్దుగుమ్మ చాలా రోజుల పాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చి మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ఈ మధ్యే సిటాడెల్ హనీ బన్నీ సిరీస్ ద్వారా మంచి సక్సెస్ అందుకున్న సమంత, తన సొంత నిర్మాణ సంస్థలోనే మా ఇంటి బంగారం ప్రాజెక్ట్ చేస్తుంది.ఇక ఈ మధ్య సమంత ఎక్కవ యాడ్స్ చేస్తూ చాలా బిజీ అయిపోయింది. ఈ క్రమంలోనే పలు యూట్యూబ్ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూలిస్తుంది. అయితే తాజాగా సమంత ఓ ఇంటర్వ్యూలో అక్కినేని నాగచైతన్య రెండో వివాహంపై స్పందించి, షాకింగ్ రిప్లై ఇచ్చింది.చైతూని ప్రేమించి పెళ్లి చేసుకున్న సమంత, మనస్పర్థల కారణంగా వీరు పరస్పర అంగీకారంతో విడిపోయారు. తర్వాత చైతూ శోభితాను రెండో వివాహం చేసుకున్నారు. కానీ సమంత మాత్రం సింగిల్‌గానే ఉంది.అయితే ఓ ఇంర్వ్యూలో సమంతకు ఊహించని ప్రశ్న ఎదురైంది. యాంకర్, మీ మాజీ భర్త కొత్త బంధంలోకి అడుగు పెట్టడం మీకు అసూయగా ఉందా అని అడగ్గా, దానికి సామ్ సమాధానం ఇస్తూ.. నా లైఫ్‌లో అసూయకు తావు లేదు. అసూయనే అన్ని చెడు పనులకు కారణం అవుతుందని నేను నమ్ముతాను. కాబట్టి నాకు ఎవరిపై అసూయ లేదు.నేను నా గత కాలపు గాయాల నుంచి బయటపడానికి చాలా శ్రమించాను. నాకు ఎరిపై ఎలాంటి అసూయ ఉండదంటూ చాలా సింపుల్‌గా ఆన్సర్ ఇచ్చేసింది. దీంతో చైతూ వివాహాన్ని సమంత చాలా లైట్ తీసుకుంది. సామ్ చాలా స్ట్రాంగ్ ఉమెన్ అంటున్నారు తన అభిమానులు.

## నడుమందాలతో మతిపోగొట్టేస్తోన్న సొగసరి..

సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది నభా నటేష్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా నభా షేర్ చేసిన సారీ ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి.పింక్ సారీలో వయ్యారాలతో మతిపోగొట్టేలా కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. చీరకట్టులో కుర్రాళ్లకు మెంటలెక్కిస్తోంది ఈ అమ్మడు. ప్రస్తుతం నభా షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది నభా. మొదటి చిత్రంతోనే యూత్ అడియన్స్ మనసు దోచుకుంది. గ్లామర్, యాక్టింగ్ పరంగా వెండితెరపై మాయ చేసింది నభాఆ తర్వాత రామ్ పోతినేని సరసన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసింది. డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాతో నభా ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. దీంతో ఒక్కసారిగా ఇండస్ట్రీలో నభా పేరు మారుమోగింది.ఆ తర్వాత యాక్సిడెంట్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరమైన నభా.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే డార్లింగ్ సినిమాతో ్లరించిన ఈ అమ్మడు.. ఇప్పుడు నిఖిల్ నటిస్తోన్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది





## పెళ్లైన రెండు నెలలకే భర్తకు కీర్తిసురేష్ షాక్

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.




## జపాన్‌లో విడుదలకానున్న నాని సినిమా..

### -పక్కా వర్కౌట్ అవుతుందంటున్న ఫ్యాన్స్



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. వరుసగా హిట్స్ కొడుతూ దూసుకుపోతున్నాడు నాని. దసరా సినిమా నుంచి మొదలు పెట్టి హాయ్ నాని, సరిపోదా శనివారం సినిమాలతో హిట్స్ అందుకున్నాడు. నాని ప్రస్తుతం హిట్ 3 సినిమా చేస్తున్నాడు. నాని ప్రొడక్షన్ హౌస్ లో హిట్ సినిమా సీక్వెల్స్ తెరకెక్కుతున్నాయి. అలాగే ఈసారి నాని హిట్ 3 సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. సరిపోదా శనివారం సినిమాతో నాని మంచి విజయాన్ని అందుకున్నాడు. సరిపోదా శనివారం సినిమా వందకోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక నాని ఇప్పుడు హిట్ 3 తర్వాత దసరా దర్శకుడితో మరో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే నాని సినిమా ఇప్పుడు జపాన్ లో విడుదలకు రెడీ అవుతుంది. ఈ మధ్య కాలంలో మన టాలీవుడ్ సినిమాలు జపాన్ లోనూ విడుదల అవుతున్నాయి. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి సినిమా జపాన్ లో విడుదలై మంచి కలెక్షన్స్ సొంతం చేసుకుంది. అక్కడి ప్రేక్షకులను కూడా విపరీతంగా ఆకట్టుకుంది. అంతకంటే ముందు సూపర్ స్టార్ రజినీకాంత్ ముత్తు సినిమా కూడా అక్కడ బ్లాక్ బస్టర్ అయ్యింది. ఇక బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలు కూడా జపాన్ లో విడుదలయ్యాయి. అక్కడి ప్రేక్షకులు కూడా మన సినిమాలను ఆదరిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సమయంలో రాజమౌళి, ఎన్టీఆర్, రామ్ చరణ్ జపాన్ వెళ్లి మరీ ప్రమోషన్స్ చేశారు. మొన్నీమధ్య విజయ్ సేతుపతి నటించిన మహారాజ సినిమా కూడా జపాన్ లో విడుదలైంది. ఇక ఇప్పుడు నాని నటించిన సరిపోదా శనివారం సినిమా కూడా జపాన్ లో విడుదలకు రెడీ అయ్యింది. ఫిబ్రవరి 14న ఈ సినిమాను జపాన్‌లో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అయితే ఈ సినిమా జపాన్ లో ప్రేక్షకులను ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి. యాక్షన్ ఎంటర్టైనర్ కాబట్టి జపాన్ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

## త్వరలో ప్రేక్షకుల ముందుకు మంగళవారం-2

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా,

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492